క్లుప్తంగా

ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ

హనుమకొండ జిల్లాలో 2,50,367, వరంగల్ జిల్లాలో 1,74,733 వినతులు

హన్మకొండ అర్బన్/కరీమాబాద్ : ప్రజాపాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. డిసెంబర్ 28న ప్రారంభమైన ఈకార్యక్రమంలో మొదట దరఖాస్తుల విషయంలో కొద్దిపాటి ఇబ్బందులు ఎదురైనా.. అధికారులు సరిచేసి విజయవంతంగా పూర్తి చేశారు. మండలం, నియోజకవర్గం, జిల్లా, ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం పది రోజులపాటు కార్యక్రమం సాగగా, హనుమకొండ జిల్లాలో మొత్తం 2,50,367, వరంగల్ జిల్లాలో 1,74,733 వినతులను అధికారులు స్వీకరించారు. వాటిని ఆన్‌లైన్ చేసి విచారణ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

మడికొండ: మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం సర్వసభ్య సమావేశం, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంక్షేమ సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పబ్లిక్ రిలేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.

క్రికెట్ పోటీలకు నవ్య ఎంపిక



విద్యారణ్యపురి: 67వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జనవరి 1న హైదరాబాద్ సైనిక్‌పురిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్‌పోటీల్లో హనుమకొండలోని రామప్ప జూనియర్ కళాశాలకు చెందిన నవ్య పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలి కర్నాకర్ గౌడ్ శనివారం తెలిపారు. ఈనెల 10న గుజరాత్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో నవ్య పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా కోచ్ అఫ్జల్, నవ్యను అభినందించారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ అశోక్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గోవా బయల్దేరిన రాష్ట్ర దివ్యాంగుల వీల్ చైర్ క్రికెట్ జట్టు



కాశిబుగ్గ: ఈనెల 8నుంచి 12వ తేదీ వరకు ఇంటర్నేషనల్ గోవా పర్పుల్ ఫెస్ట్‌లో జరగనున్న సౌత్ ఇండియా దివ్యాంగుల వీల్‌చైర్ క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ దివ్యాంగుల వీల్ చైర్ క్రికెట్ జట్టు వరంగల్ నుంచి గోవాకు శనివారం బయల్దేరింది. వారిలో వరంగల్‌కు చెందిన దివ్యాంగుడు కొల్లూరి అరుణ్‌జాన్.. జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. కీపర్‌గా మోనుషిక్, వెంకటేష్, శివ, రాంజీ, శ్రీకాంత్, దొరబాబు, సతీష్, శివశంకర్, అశోకం, రాకేష్, మల్లికార్జున్, కోచ్ సదువుల మధు, మేనేజర్ సన్నీ తదితరులు ఉన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్


రజనీకుమార్


శంకర్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇద్దరు పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. 'ప్రత్యేక తెలంగాణ ఉద్యమం - పాట' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి తెలుగు విభాగం పరిశోధకుడు బి.రజనీకుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. అలాగే, 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వెల్ఫేర్ మీసర్స్ అండ్ రిహబిలిటేషన్ స్కీమ్స్ ఫర్ విజువల్లీ డిసెబుల్డ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఐ ఏ స్టడీ' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధకుడు నిమ్మనగోటి శంకర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి పేర్కొన్నారు.

కేయూ వద్ద ఎంఎస్ఎఫ్ నిరసన

కేయూ క్యాంపస్: ఏపీ గుంటూరు జిల్లాలోని నాగార్జున యూనివర్సిటీలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జాతీయ సమావేశం ఏర్పాటు చేసేందుకు ఉపక్రమించగా ఆ యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ అనుమతి నిరాకరించారని కేయూ ఎంఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్‌వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో కేయూ ఎంఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ వడ్డెపెల్లి మధు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళి, జిల్లా అధ్యక్షుడు సుకుమార్, బాధ్యులు తిరుపతిమాదిగ, సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు భిక్షపతి, ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి మంద స్వరాజ్‌మాదిగ, బాధ్యుడు సూర్యం పాల్గొన్నారు.

కాశిబుగ్గ: ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకులు



వరంగల్ చౌరస్తా: దరఖాస్తులు స్వీకరిస్తున్న సిబ్బంది



హన్మకొండ అర్బన్: స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆరు గ్యారంటీలతో పేదలకు న్యాయం

కాశిబుగ్గ: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పేదలకు న్యాయం జరుగుతుందని పార్టీ 18వ డివిజన్ నాయకులు మడుపల్లి జాషువా, జన్ను వివేక్ తెలిపారు. డివిజన్‌లోని ప్రతాప్‌నగర్‌లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం వారు సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, ఈసంపెల్లి ప్రభాకర్, ఐత సురేష్, గబ్బెట సుధాకర్, బొక్క భాస్కర్, కొల్లూరి బన్నీ, విశాల్, సాయికుమార్, నాని పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

కాశిబుగ్గ: ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఆర్‌పీలు ఎంతో కృషి చేశారని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అన్నారు. డివిజన్‌లోని బీఎస్‌రావుకాలనీ కమిటీ హాల్‌లో శనివారం నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించిన సిబ్బందికి ఆయన స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కుసుమ సతీష్, తోట బాలరాజు, సిలువేరు శ్రీనివాస్, ఫయాజ్, వేణు, కూరాకుల చంద్రశేఖర్, దేవనూరి రవి, శివప్రసాద్, చిరంజీవి, ఎండీ.ఆఫీస్, ప్రశాంత్, వంశీ, మక్బూల్, బిట్టు, కొమరన్న, నటరాజ్, నరేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

వరంగల్ చౌరస్తా: అర్హులందరికీ అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలు వర్తిస్తాయని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ అన్నారు. వరంగల్ 27వ డివిజన్ స్టేషన్ రోడ్డులో బాపూజీ కమ్యూనిటీ హాల్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ డివిజన్‌లో 2,700పైగా దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ భాషపాక సదానందం, కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్, గుల్లపల్లి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షుడు ఎర్రం కమల్, నాయకులు పోలెపాక విశాల్ బాబు, సర్దార్ జస్వీర్ సింగ్, కోగిల యాకుబ్, కట్కూరి అన్వేష్, కొండమీది సదానందం, ఎర్రం లక్ష్మణ్, కోగిల యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి స్వీట్ల పంపిణీ

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో నగరంలోని 60 డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్ -1 కమ్యూనిటీ హాల్, 58వ డివిజన్ వడ్డెపల్లి వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన శిబిరాల్లో విధులు నిర్వర్తించి సేవలందించిన పలువురు మున్సిపల్ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎనుగంటి నాగరాజు, డివిజన్ల అధ్యక్షులు తాళ్లపెల్లి సుధాకర్, పున్నంచందర్, నాయకులు సంధ్య, సమ్మయ్య, జనగాం శ్రీనివాస్‌గౌడ్, తాళ్లపెల్లి రవీందర్, హైమద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంపీరియల్ కాలనీలో ప్రజాపాలన

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. డివిజన్ నుంచి 2,649 దరఖాస్తులు వచ్చినట్లు కాంగ్రెస్ నాయకుడు సందెల విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఇమ్మడి బాబు, రావుల విద్యాసాగర్, ఇమ్మడి నాగరాజు, చిన్న, సత్యవరం మధుకర్, విక్రాంత్, వంశీ, ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: 46, 64వ డివిజన్లలో ప్రజాపాలన దరఖాస్తులను నోడల్ అధికారి డిప్యూటీ సిటీ ప్లానర్ ప్రకాష్‌రెడ్డి, ఆర్ఐ సురేందర్ శనివారం స్వీకరించారు. చివరిరోజు కావడంతో దరఖాస్తుల సమర్పించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో అధికారులు బాబురావు, హనుమంత్, సదానందం, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, స్థానికులు వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, నమిండ్ల కృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటి, మహిళా సంఘాల ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి కల సాకారమే కాంగ్రెస్ లక్ష్యం

ఖిలా వరంగల్: సీఎం రేవంత్‌రెడ్డితోనే పేదల సంక్షేమం, సుపరిపాలన అందుతుందని, ప్రతీ ఇంటికి అభయ హస్తం పథకాలు అందనున్నాయని కాంగ్రెస్ నేత, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ తెలిపారు. అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో అధికారుల ఆధ్వర్యంలో పలు డివిజన్లలో ఎనిమిది రోజులుగా జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం, సామాన్యుడి కల సహకారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విజయ, రాంచందర్, లావణ్య, అరుణ, భవాని పాల్గొన్నారు. వరంగల్ కరీమాబాద్ సీఆర్‌సీ భవనంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్, స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి పాల్గొని ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల స్థలం ఇవ్వాలని కోరారు. ఈమేరకు దరఖాస్తును అధికారులకు చేశారు.


కాజీపేట ఇంపీరియల్ కాలనీలో..


మడికొండలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు


ఖిలా వరంగల్: స్వీట్లు అందజేస్తున్న శ్రీనివాస్

సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

హసన్‌పర్తి: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని నిట్ ప్రొఫెసర్ ఆంజనేయులు సూచించారు. కిట్స్ వరంగల్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ హెచ్ఆర్‌డీ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ సహకారంతో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 'ఐడియా థాన్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సాంకేతిక రంగానికి సంబంధించిన వినూత్న ఆలోచనలను రూపొందించేందుకు, అత్యంత సంక్లిష్టమైన వాటిని పరిష్కరించేందుకు ఉచిత సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఆవిష్కరణల కోసం సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం ఈ ఈవెంట్ ప్రధాన ఉద్దేశమని వివరించారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆంజనేయులు

తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ శంకర్, ప్రొఫెసర్ నర్సింహారావు, డాక్టర్ విజయ్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకరాచారి, విద్యార్థి ప్రతినిధులు జైద్, సాత్విక్, నితీష్, రిషిత్, శశి, వర్షిత, స్నేహ, అద్విక్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల వితరణ

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్‌కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి వెస్ట్ సిటీ వరకు ప్రతీఇంటికి వెస్ట్‌సిటీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెస్ట్ సిటీ కాలనీ ప్రెసిడెంట్ ఎల్లయ్య, సెక్రటరీ శ్రీనివాస్‌రావు, జగదీష్, శ్రీవాణి, మంగ, లత పాల్గొన్నారు.

విశ్వనాథ కాలనీలో..

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయ స్వామి గుడికి చేరిన రాములోరి అక్షింతలకు శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకుడు కోటయ్య శర్మ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు గంగు సతీష్‌శర్మ, చలమల సత్యనారాయణ, రవికుమార్, రుక్మాచారి, రాజేష్, సదానందం, వాసుదేవ్, భూపాల్, సంజీవ్ గోపి, సురేష్, సంపత్, శ్రీనాథ్, శరత్‌బాబు, దేవేందర్, భరత్, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో..

మామునూరు: అల్లీపురం, మామునూరు తదితర గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతలను భక్తులు శనివారం ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జలగం అనిత, నాయకులు రంజిత్, బోళ్ల బాబు, బుస్సా వెంకన్న, ముప్ప సతీష్, లక్కరాజు, బైరి రమేష్, శీలం సాంబశివ, భిక్షపతి, సారంగపాణి, భీమలింగం, ముప్ప రాజు, గాదె సాంబయ్య, బండి రాజు పాల్గొన్నారు.

'ఆర్ట్స్' వలంటీర్లకు మొదటి బహుమతి


వలంటీర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

కేయూ క్యాంపస్: సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా యువజన క్రీడాశాఖల ఆధ్వర్యంలో డిసెంబర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కేడెట్లు ఉత్తమ ప్రదర్శన నిర్వహించి మొదటి బహుమతి సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాలలో శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తా..

హన్మకొండ చౌరస్తా: మాదిగలను మోసం చేసిన బీజేపీ పక్షాన మంద కృష్ణమాదిగ వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బరిలో నిలిస్తే, తాను కాంగ్రెస్ పార్టీ తరఫున ఇక్కడి నుంచే పోటీ చేస్తానని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. హనుమకొండలోని టీఎన్జీఓఎస్ భవన్‌లో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) అధ్యక్షుడు మైసా ఉపేందర్ అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. ఈమేరకు వరంగల్ పార్లమెంట్ నుంచి పిడమర్తి రవి పోటీ చేస్తే తమ మద్దతు ఉంటుందని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, ఓడెల శంకర్, మంద ఆరోగ్యం, సంపత్, రాయిశెట్టి ఉపేందర్, మధుకర్, అశోక్, గోపి, అరూరి రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పిడమర్తి రవి

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి


శిబిరంలో రాజు, శ్రీనివాస్, తదితరులు

హన్మకొండ అర్బన్: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని శ్రీచక్ర ఆస్పత్రి ఫౌండర్, చైర్మన్, అడ్వకేట్ కొత్తపెల్లి రాజు, హనుమకొండ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చల్లా శ్రీనివాస్ అన్నారు. నగరంలోని శ్రీచక్ర ఆస్పత్రిలో వీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంపై సమాజంలోని ప్రతీఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో శ్రీచక్ర ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్లు వీ.ప్రసాద్, గోపినాథ్, ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ రచ్చ కల్యాణి, న్యాయవాదులు దేవులపల్లి రాజేష్, మున్నారపు మహేష్, కందుకూరి మోహన్, గంధం రమేష్, వంశీ, పెండ్యాల అనిల్‌కుమార్, నరేష్, కేయూ విద్యార్థి నాయకులు సురేష్, తేజ, ఠాగూర్, వీవీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ దూడ ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ దండెంపెల్లి సురేందర్, ఫరీద్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధైర్య, సాహసాలు కలిగి ఉండాలి

కేయూ క్యాంపస్: యువత ధైర్య, సాహసాలు కలిగి ఉండాలని ప్రవాస భారతీయుడు, అమెరికా న్యూజెర్సీలోని డాక్టర్ రవీందర్ తోట అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలనా భవనం సెనెట్ హాల్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన విద్యార్థులతో శనివారం జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లక్ష్యం ఉన్నతంగా ఉండాలని సూచించారు. అనంతరం, కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ సర్దుకుపోయే గుణం, కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలని చెప్పారు. కేయూ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రతి సందర్భం తమ విజయానికి పునాది అని వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సమన్వయకులుగా వ్యవహరించగా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వీసీ రమేష్

సీబీఐతో విచారణ చేయించాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీస్ ఇన్‌చార్జ్ రహమాన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం స్పందించాలని, కబ్జాకు గురైన కేయూ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి రూ.వేయి కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్‌యాదవ్, జిల్లా సమితి సభ్యులు కుశాల్, నాయకులు జ్యోతిక, అమూల్య, అజార్, కుమార్, రమేష్, హేమంత్ పాల్గొన్నారు.

కేయూ వీసీ రమేష్ రాజీనామా చేయాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, వీసీ తాటికొండ రాజయ్య నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని న్యూబాయ్స్ హాస్టల్‌లో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాల వ్యాపారి వద్ద కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన విషయం తెలిసిందే. సమావేశంలో ఏబీవీపీ కేయూ ఇన్‌చార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు చట్ల సతీష్, గట్టు ప్రశాంత్, కుంట హర్షవర్ధన్, నిఖిల్, సాయికుమార్, ప్రణయ్, శ్రావణ్, మల్లేష్, చంద్రశేఖర్, జగదీష్, ప్రశాంత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాచర్ల రాంబాబు

సంక్షిప్తంగా

డిగ్రీ కళాశాల భవనానికి కృషి

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. మంత్రి సురేఖను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రపు శ్రీనివాస్‌తోపాటు అధ్యాపకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కళాశాల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

అనంతమల్లయ్యకు పలువురి నివాళి

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రం వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి ఇటీవల కన్నుమూశారు. ఈమేరకు ఆలయ ఆవరణలో ఆయన చిత్రపటం వద్ద పలువురు పట్టణ వాసులు శనివారం నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు చంద్రయ్య, రావుల సదానందం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

హసన్‌పర్తి: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ముచ్చర్లకు చెందిన మట్టెడ ప్రదీప్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి రూ.3వేలు ఆర్థిక సాయం చేశారు.

8నుంచి రైల్వే రిలే నిరాహార దీక్షలు

కాజీపేట రూరల్: కొంత పింఛన్ విధానం రద్దు చేస్తూ, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాజీపేట జంక్షన్ ఎదుట సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కాజీపేట అన్ని బ్రాంచీల ఆధ్వర్యంలో ఈనెల 8, 9వ తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ పిల్లల మర్రి రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాజీపేట జంక్షన్‌లో పలు విభాగాల్లో ఉన్న రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టెక్స్‌టైల్ పార్కు సమస్యలు పరిష్కరించాలి

మడికొండ: రాష్ట్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మడికొండ టెక్స్‌టైల్ మ్యాన్‌ఫ్యాక్చర్స్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్‌లో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పార్కులోని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కూరపాటి విజయ్‌కుమార్, రవీందర్, మామిడి రాజు, మచ్చ వీరన్న, డాక్టర్ వెంకట్రాములు, రంగస్వామి, తిరుపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌కు చెందిన కోడం శివకృష్ణ ఆధ్వర్యంలో కొండా యువసేన పేరుతో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజు, కత్తెరసాల శ్రీధర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

విద్యారణ్యపురి: స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రూపొందించిన నూతన సంవత్సర డైరీని హనుమకొండలో తన నివాసంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం ఆవిష్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, ఎస్టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రటరీ రాంబాబు, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధులిమాయే, నాగరాజ్, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

8న 'పింగిళి'లో జాతీయ సదస్సు





మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయినిని ఆహ్వానిస్తున్న పింగిళి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

- మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఆహ్వానం

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు హనుమకొండలో మంత్రి కొండా సురేఖ, పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని వేర్వేరుగా శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈనెల 8న కళాశాలలో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి రేణుక, డాక్టర్ సురేశ్‌బాబు, డాక్టర్ భాస్కర్, డాక్టర్ రజిత, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో పుట్టిన రోజు వేడుకలు



హన్మకొండ: సులక్ష్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మండువ సంతోష్ 17ఏళ్లుగా తన పుట్టిన రోజు వేడుకలను అనాథ, వృద్ధాశ్రమాల్లో జరుపుకుంటున్నారు. ఈమేరకు హనుమకొండలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో అనాథ విద్యార్థులతో కలిసి శుక్రవారం రాత్రి కేక్ కట్ చేశారు. అనంతరం వారికి అన్నదానం చేశారు. తర్వాత ఏకశిల వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్యన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సులక్ష్య సేవా సమితి సభ్యులు వినయ్, సాయి కిరణ్, కార్తీక్, ఆరవ్, శ్రీకాంత్, ఆదిత్య, భరత్, శంతన్, ఒయాసిస్ అనాథాశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు చంద్రప్రకాష్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాధ పాల్గొన్నారు.